ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
MHR TV
మెదక్ | శనివారం 03, అక్టోంబర్ 2026 | పేజీలు: 4 | వెల: రూ.1



## రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం

- కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్
- మదనపల్లెలో ఉద్యానహబ్, ఐఎస్‌పీకు శంకుస్థాపన
- కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్
- రైతులకు కిసాన్ క్రెడిట్ ద్వారా పంట రుణాలు
- యూరియాకొరతలేకుండా చర్యలుతీసుకుంటున్నామనివెల్లడి
- యూరియా బ్యాగ్ రూ.300 కంటే ఎక్కువకు విక్రయించొద్దని ఆదేశాలు
- గ్రామాల్లో గోబర్ధన్ స్కీమ్‌తో బయోగ్యాస్ ఉత్పత్తి



## కళ్యాణలక్ష్మి పథకాన్ని రద్దు చేసే కుట్రలు

- కళ్యాణలక్ష్మి పథకానికి 12 ఏళ్లు పూర్తి
- కేసీఆర్ మానవీయ పాలనకు నిదర్శనం: కేటీఆర్
- గిరిజన తండాలో ఘటనతో పథకానికి ప్రేరణ
- పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ.1,00,116 సాయం
- 16.78 లక్షల పేద కుటుంబాలకు లబ్ధి
- తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించింది: కేటీఆర్
- బాల్య వివాహాల తగ్గింపులోనూ కీలక పాత్ర
- కళ్యాణలక్ష్మిని కాంగ్రెస్ నీరుగారుస్తోందని ఆరోపణ
- పథకం రద్దుకు కుట్రలు జరుగుతున్నాయంటూ విమర్శలు
- తులం బంగారం హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్న



## కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్న ప్రజలు

- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి
- గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడికి నివాళులు
- జమ్మికుంట గాంధీ-చౌక్‌లో విగ్రహానికి పూలమాల
- వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారన్న బండి
- గాంధీ అసలైన వారసుడు మోదీ, బీజేపీ అని వ్యాఖ్య
- కాంగ్రెస్‌పై బండి సంజయ్ తీవ్ర విమర్శలు



## దేశం, ధర్మం వేర్వేరు కాదు

- ప్రపంచానికి భారత్ దిశానిర్దేశం చేస్తోంది
- ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్
- ముంబయిలో యువజన సంస్థ కార్యక్రమంలో ప్రసంగం
- శాంతి, శ్రేయస్సు దిశగా భారత్ మార్గం చూపించిందని వ్యాఖ్య
- ప్రపంచ సవాళ్ల పరిష్కారంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని వెల్లడి
- అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య వైరుధ్యాలపై ప్రస్తావన
- వ్యక్తిగత స్వేచ్ఛ పెరిగేకొద్దీ కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని వ్యాఖ్య
- మత విశ్వాసాలు, సంఘర్షణల మధ్య ప్రపంచం ఇబ్బందులు
- వేదాలు, ఉపనిషత్తులు, రామాయణ, మహాభారతాలను ప్రస్తావించిన భాగవత్
- ఏ దేశంపై దాడి చేయకుండా భారత్ శాంతి మార్గంలో సాగిందని వెల్లడి

న్యూఢిల్లీ, (ప్రజాస్వరం):
ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారం చూపే శక్తి భారత్‌కు ఉందని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. శాంతి, శ్రేయస్సు దిశగా భారత్ ప్రపంచానికి మార్గం చూపించిందని పేర్కొన్నారు. ముంబయిలో ఓ యువజన సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ప్రపంచం ఎదుర్కొంటున్న వైరుధ్యాలు
ప్రస్తుతం ప్రపంచ దేశాలు అనేక వైరుధ్యాలతో సతమతమవుతున్నాయని ..మిగతా 2లో



## హనుమాన్ చాలిసా చదివి ధైర్యం తెచ్చుకున్నా

- ప్రధాని మోదీతో కెప్టెన్ మచ్చర్ భావోద్వేగ సంభాషణ
- ఆసుపత్రి నుంచే మోదీతో వీడియో కాల్‌లో మాట్లాడిన కెప్టెన్
- మచ్చర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ప్రధాని
- కాక్‌పిట్‌లో ఎదురైన పరిస్థితిని మోదీకి వివరించిన పైలట్
- గాయపడినా కాక్‌పిట్ తలుపు తెరిచిన మచ్చర్
- ప్రయాణికుల ప్రాణాలు కాపాడేందుకు చివరి వరకు పోరాటం
- 174 మంది ఉన్న విమానం సురక్షితంగా ల్యాండింగ్
- హనుమాన్ చాలీసా జపిస్తూ ధైర్యంగా ఉన్నానన్న కెప్టెన్
- 'నేను లేవకపోతే అందరూ చనిపోయేవారు' అని వెల్లడి
- మచ్చర్ ధైర్యసాహసాలను ప్రశంసించిన మోదీ
- గతంలో మచ్చర్ కుటుంబ సభ్యులతోనూ మాట్లాడిన ప్రధాని

హైదరాబాద్, (ప్రజాస్వరం):
ఫ్లైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో జరిగిన హింసాత్మక ఘటనలో గాయపడిన భారత కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. యూఏఈలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మచ్చర్‌తో శుక్రవారం వీడియో కాల్ నిర్వహించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాక్‌పిట్‌లో ఎదురైన తీవ్ర పరిస్థితులను కెప్టెన్ మచ్చర్ ప్రధానికి వివరించారు.

**'మీ ధైర్యం ఎంతోమందికి స్ఫూర్తి'**
కష్ట సమయంలో మచ్చర్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తిని మోదీ ప్రశంసించారు. ప్రయాణికుల భద్రత మిగతా 2 లో..

## డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్



హైదరాబాద్, (ప్రజాస్వరం):
తెలంగాణలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం చేపట్టిన బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్ల నిర్మాణాలను పూర్తి చేయాలని, డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అన్ని సెంట్రల్ కిచెన్లను ఒకేసారి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని దీర్ఘకాలం కొనసాగించే కార్యక్రమంగా పరిగణించి అత్యంత జాగ్రత్తగా అమలు చేయాలని సూచించారు.

**సీఎంతో హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధుల భేటీ**
శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులు రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ కోసం హరే కృష్ణ ఫౌండేషన్‌తో జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఒప్పందం చేసుకున్నాయి.
ఈ సంస్థల సహకారంతో నాగర్‌కర్నూల్, వికారాబాద్ జిల్లాల్లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్లను ఏర్పాటు చేయనున్నారు.

**నాగర్‌కర్నూల్ కిచెన్‌కు రూ.5.17 కోట్లు**
నాగర్‌కర్నూల్‌లో సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ మిగతా 2 లో..

- సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన
- నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశం
- డిసెంబర్ 9న ఒకేసారి కిచెన్ల ప్రారంభం
- హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధులతో సీఎం సమావేశం
- నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లో ఆధునిక కమ్యూనిటీ కిచెన్లు
- నాగర్‌కర్నూల్ కిచెన్‌కు రూ.5.17 కోట్ల విరాళం
- వికారాబాద్ కిచెన్‌కు రూ.4 కోట్ల ఆర్థిక సహాయం
- విద్యార్థుల శారీరక, విద్యా పురోగతిపై ట్రాక్ రికార్డు
- ఆహారంలోని క్యాలరీల లెక్కింపునకు యాప్‌లు

## హైదరాబాద్‌లో మెట్రో -ఆర్టీసీ కామన్ పాస్..

- ప్రజాభవన్‌లో కామన్ పాస్‌ను ఆవిష్కరించిన భట్టి విక్రమార్క
- కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్, వివేక్, అజారుద్దీన్
- సీఎంతో కలిపి 15 మంది మంత్రులకు వన్ డే పాస్‌లు
- మంత్రుల కోసం కామన్ పాస్‌లు కొనుగోలు చేసిన భట్టి
- శనివారం బేగంపేట నుంచి మంత్రుల మెట్రో ప్రయాణం
- ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతమే లక్ష్యం
- ఆర్టీసీ, మెట్రో, ఆటో సేవల అనుసంధానానికి చర్యలు
- హైదరాబాద్‌లో రూ.52 వేల కోట్ల అభివృద్ధి పనులు
- ఫేజ్-2లో రూ.38 వేల కోట్లతో మెట్రో పనులు
- మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతాం

హైదరాబాద్, (ప్రజాస్వరం):
హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థలో మరో కీలక సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఒకే కామన్ పాస్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మెట్రో-ఆర్టీసీ కామన్ పాస్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.
కామన్ పాస్ ప్రారంభోత్సవంలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిపి 15 మంది మంత్రుల కోసం వన్ డే ఆర్టీసీ-మెట్రో కామన్ పాస్‌లను కొనుగోలు చేశారు. శనివారం ఉదయం 10 గంటలకు మిగతా 2 లో..




## ఖైరతాబాద్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌దే విజయం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీమా
- సిట్టింగ్ స్థానాల్లో సింపతీ లేకుండానే గెలిచామన్న మంత్రి
- డిసెంబర్ నాటికి హైదరాబాద్-విజయవాడ 65వ జాతీయ రహదారిపై బ్లాక్‌స్పాట్ల పనులు పూర్తి
- ఎస్ఎల్‌బీసీలో 600 మీటర్ల పనులు పూర్తి చేశామని వెల్లడి
- జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేస్తామని ప్రకటన
- అమెరికా వెళ్లినంత మాత్రాన అందరూ సంపన్నులు కాలేరని వ్యాఖ్య
- కేటీఆర్ సంపన్నుడని ఆయనే ఒప్పుకున్నారని మంత్రి వ్యాఖ్య
- కేటీఆర్‌కు వందల ఎకరాలు, ఫాంహౌస్‌లు ఉన్నాయని ఆరోపణ
- రైతులకు ఎకరాకు రూ.లక్ష చొప్పున సాయం చేయాలని డిమాండ్



హైదరాబాద్, (ప్రజాస్వరం):
ఖైరతాబాద్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఏబీఎన్ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. సిట్టింగ్ స్థానాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మరణించిన సందర్భాల్లోనూ సింపతీ లేకుండా మిగతా 2లో..

## కొడంగల్‌లో బీఆర్ఎస్ భారీ సభ

- రేవంత్ రెడ్డికి చెమటలు పట్టిస్తాం
- మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్
- సిరిసిల్లలో సీఎం బలప్రదర్శన చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్న
- సిరిసిల్ల సభతో రేవంత్‌కు మైలేజ్ కంటే నష్టమే ఎక్కువని వ్యాఖ్య
- సిద్ధిపేట సభ తర్వాత కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ
- కొడంగల్ సభతో సీఎంకు చెమటలు పడతాయని వ్యాఖ్య
- ఖైరతాబాద్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా
- పార్టీలు మారినందుకు దానం నాగేందర్‌పై ఓటర్ల ఆగ్రహం
- గతంలో ఓటు వేయని వారు ఈసారి కసితో ఓటేస్తారని వ్యాఖ్య
- డబ్బులు ఇచ్చినా కాంగ్రెస్‌కు ఓటు వేయరని వ్యాఖ్య

హైదరాబాద్, (ప్రజాస్వరం):
కొడంగల్‌లో బీఆర్ఎస్ నిర్వహించనున్న సభతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజకీయంగా గట్టి మిగతా 2లో..



## బీజేపీలో చేరిన పలువురు సీరియల్ ఆర్టిస్టులు

- బీజేపీ కార్యాలయంలో చేరికల కార్యక్రమం
- టీవీ ఆర్టిస్ట్ స్వర్ణలతకు పార్టీ కండువా
- పలువురు సీరియల్ ఆర్టిస్టులకు ఆహ్వానం
- రాంచందర్ రావు సమక్షంలో చేరికలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి విమర్శలు
- అక్రమ సంపాదనపై రెండు పార్టీలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని వ్యాఖ్య
- బీఆర్ఎస్ అవినీతి చిట్టా ఏమైందని ప్రశ్న
- వెయ్యి రోజులైనా ఒక్కరినీ జైలుకు పంపలేదని విమర్శ
- రైతులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని డిమాండ్
- బీజేపీ ప్రత్యామ్నాయ పార్టీగా ఎదుగుతోందన్న రాంచందర్ రావు



హైదరాబాద్, (ప్రజాస్వరం):
నగరంలోని బీజేపీ కార్యాలయంలో పలువురు సీరియల్ ఆర్టిస్టులు ఆ పార్టీలో చేరారు. టీవీ ఆర్టిస్ట్ వేములపల్లి స్వర్ణలతతో పాటు పలువురు కళాకారులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై విమర్శలు చేశారు. అక్రమ సంపాదన విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు మిగతా 2 లో..

# దేశం, ధర్మం వేర్వేరు కాదు

మొదటిపేజీ తరువాయి

భాగవత్ అన్నారు. అభివృద్ధి పెరిగే కొద్దీ పర్యావరణం దెబ్బతింటోందని చెప్పారు. మరోవైపు పర్యావరణాన్ని కాపాడే ప్రయత్నాల్లో అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.
వ్యక్తిగత స్వేచ్ఛ, కుటుంబ జీవనం మధ్య కూడా వైరుధ్యం కనిపిస్తోందన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛ పెరిగేకొద్దీ కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని వ్యాఖ్యానించారు. మత విశ్వాసాలు, సంఘర్షణల మధ్య ప్రపంచ దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెప్పారు.

**'ఒకదాన్ని వదులుకుని మరోదాన్ని ఎంచుకోలేం'**

ప్రపంచంలోని సమస్యలకు ఒకదాన్ని వదులుకుని మరోదాన్ని ఎంచుకోవడం పరిష్కారం కాదని భాగవత్ అన్నారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండింటినీ సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

**భారత్ జ్ఞానం ప్రపంచానికి అవసరం**

వేదాలు, ఉపనిషత్తులు, రామాయణం, మహాభారతం, సాధువుల బోధనల నుంచి భారత్‌కు వచ్చిన జ్ఞానం ప్రపంచానికి అవసరమని భాగవత్ అన్నారు. ప్రస్తుత ప్రపంచ సవాళ్లకు ఈ జ్ఞానం దిశానిర్దేశం చేయగలదని పేర్కొన్నారు.

**దేశం, ధర్మం వేర్వేరు కాదు**

దేశం, ధర్మం వేర్వేరు కాదని మోహన్ భాగవత్ అన్నారు. దేశాన్ని నిలబెట్టడంలో ధర్మం సహాయపడుతుందని చెప్పారు. దేశం బలహీనపడితే ధర్మానికి కూడా ముప్పు వస్తుందని పేర్కొన్నారు. రెండింటినీ ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

**'ఎవరినీ నియంత్రించలేదు'**

ఏ దేశంపైనా దాడి చేయకుండా, ఎవరినీ తన నియంత్రణలోకి తీసుకోకుండా భారత్ ఎన్నో ఏళ్లుగా శాంతి, సంతోషాలతో ముందుకు సాగుతోందని భాగవత్ అన్నారు. ప్రపంచానికి శాంతి, శ్రేయస్సు దిశగా భారత్ తన మార్గాన్ని చూపించిందని పేర్కొన్నారు.

# కళ్యాణలక్ష్మి పథకాన్ని రద్దు చేసే కుట్రలు

- **కళ్యాణలక్ష్మి పథకానికి 12 ఏళ్లు పూర్తి**
- **కేసీఆర్ మానవీయ పాలనకు నిదర్శనం: కేటీఆర్**
- **గిరిజన తండాలో ఘటనతో పథకానికి ప్రేరణ**
- **పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ.1,00,116 సాయం**
- **16.78 లక్షల పేద కుటుంబాలకు లబ్ధి**
- **తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించింది: కేటీఆర్**
- **బాల్య వివాహాల తగ్గింపులోనూ కీలక పాత్ర**
- **కళ్యాణలక్ష్మిని కాంగ్రెస్ నీరుగారుస్తోందని ఆరోపణ**
- **పథకం రద్దుకు కుట్రలు జరుగుతున్నాయంటూ విమర్శలు**
- **తులం బంగారం హామీ ఏమైందని కేటీఆర్ ప్రశ్న**

హైదరాబాద్, (ప్రజాస్వరం):

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మానవీయ పాలనకు 'కళ్యాణలక్ష్మి' పథకమే నిలువెత్తు నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి పథకం ప్రారంభమై 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ట్వీట్ చేశారు. ఉద్యమ సమయంలో ఒక గిరిజన తండాలో స్వయంగా చూసిన ఒక సంఘటన ప్రేరణగా కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. తెలంగాణలోని లక్షల కుటుంబాలకు ఆడబిడ్డ పెండ్లి సమయంలో కేసీఆర్ మేనమామ లాగా నిలిచారని.. పేద కుటుంబాలకు పెద్ద దిక్కయ్యారన్నారు. పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ. 1,00,116 కానుకగా అందించాలన్న ఆలోచన కేసీఆర్‌కు తప్ప ప్రపంచంలోని ఏ నాయకుడికి రాలేదని కొనియాడారు. ఆడబిడ్డ పెళ్లి సమయంలో తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకం ఉపయోగపడింది. బాల్య వివాహాలను కూడా తగ్గించిందని పేర్కొన్నారు. గత పన్నెండేళ్లలో కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ ద్వారా 16.78 లక్షల పేద కుటుంబాలకు లబ్ధి చేకూరిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చాక కళ్యాణలక్ష్మి పథకాన్ని నీరుగార్చడమే కాకుండా.. పూర్తిగా రద్దు చేసే కుట్రలు జరుగుతున్నాయని.. కళ్యాణలక్ష్మితో పాటు ఇస్తానన్న తులం బంగారం దేవుడెరుగు, అసలు ఈ పథకమే లేకుండా చేసేందుకు రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారని ఆరోపించారు. కళ్యాణలక్ష్మి పథకం అమలులోకి వచ్చి ఈ రోజుతో 12 ఏళ్ళు నిండిన శుభ సమయాన... లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఖైరతాబాద్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌దే విజయం

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని పేర్కొన్నారు. అదే విధంగా ఖైరతాబాద్ ఉపఎన్నికలోనూ కాంగ్రెస్ గెలుస్తుందని అన్నారు. అయితే ఖైరతాబాద్ ఉపఎన్నికకు సంబంధించి ప్రస్తుతం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయలేదు. పెండింగ్‌లో ఉన్న ఎన్నికల పిటిషన్ తేలే వరకు ఉపఎన్నిక నోటిఫికేషన్ ఇవ్వబోమని ఈసీ తెలంగాణ హైకోర్టుకు తెలిపింది.

**డిసెంబర్ నాటికి బ్లాక్‌స్పాట్ల పనులు పూర్తి**

హైదరాబాద్‌విజయవాడ 65వ జాతీయ రహదారిపై ఉన్న అన్ని బ్లాక్‌స్పాట్లకు సంబంధించిన పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రహదారి భద్రతకు సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.

**జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ**

ఎస్ఎల్‌బీసీ పనుల్లో ఇప్పటివరకు 600 మీటర్ల మేర పనులు పూర్తి చేశామని మంత్రి తెలిపారు. జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ పనులను పూర్తి చేస్తామని ప్రకటించారు.

**అమెరికా వెళ్తే అందరూ సంపన్నులు కాలేరు**

అమెరికాలో ఐదేళ్లు ఉద్యోగం చేస్తే మూడు ఫైవ్‌స్టార్ హోటళ్లను కొనుగోలు చేయొచ్చనే విధంగా మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. అమెరికాలో 20 ఏళ్లుగా ఉంటున్నవారు కూడా చిన్న ఇళ్లు కొనలేని పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. అమెరికా వెళ్లినంత మాత్రాన అందరూ సంపన్నులు కాలేరని అన్నారు.

**కేటీఆర్ ఆస్తులపై మంత్రి వ్యాఖ్యలు**

కేటీఆర్ సంపన్నుడని ఆయనే ఒప్పుకున్నారని కోమటిరెడ్డి పేర్కొన్నారు. కేటీఆర్‌కు వందల ఎకరాల భూములు, ఫాంహౌస్‌లు ఉన్నాయని ఆరోపించారు. కరవు పరిస్థితులు ఉంటే రైతులకు ఎకరాకు రూ.లక్ష చొప్పున సాయం చేయాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ ఆస్తులపై తాజాగా రాజకీయంగా విమర్శలు, ప్రతివిమర్శలు కొనసాగుతున్నాయి. రేవంత్‌రెడ్డి చేసిన ఆస్తుల ఆరోపణలను కేటీఆర్ ఇప్పటికే ఖండిస్తూ.. తన పెట్టుబడుల వివరాలను 2009 ఎన్నికల అఫిడవిట్‌లోనే వెల్లడించానని చెప్పారు.

**రైతులకు సరిపడా విద్యుత్ ఇచ్చాం**

రాష్ట్రంలో రైతులకు సరిపడా విద్యుత్ సరఫరా చేశామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం పంటలు కోతకు వచ్చే దశలో ఉన్నాయని చెప్పారు. అవసరమైన సమయంలో పక్క రాష్ట్రం నుంచి యూనిట్‌కు రూ.10 చొప్పున విద్యుత్ కొనుగోలు చేసి సరఫరా చేశామని పేర్కొన్నారు.

**వరి సాగు 5 శాతం తగ్గింది**

గత సీజన్‌తో పోలిస్తే ఈసారి రాష్ట్రంలో వరి సాగు 5 శాతం తగ్గిందని మంత్రి తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, సాగు విస్తీర్ణం తదితర అంశాలపై రాష్ట్రంలో ప్రస్తుతం చర్చ జరుగుతున్న నేపథ్యంలో కోమటిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో వర్షపాతం లోటు, ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా సమీక్ష చేపట్టి, అఖిలపక్ష సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించింది.



# డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్

మొదటిపేజీ తరువాయి

కిచెన్ ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.5.17 కోట్ల ఆర్థిక సహాయం అందించింది. ఈ మేరకు సంస్థ సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈవో అనిల్ బాబు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హరే కృష్ణ ఫౌండేషన్‌కు చెక్కును అందజేశారు.

**వికారాబాద్‌కు రూ.4 కోట్ల సాయం**

వికారాబాద్‌లో ఆధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నిర్మాణానికి చైన్ ల్యాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.4 కోట్ల ఆర్థిక సహాయం అందించింది. సంస్థ ప్రతినిధి సమంత డే, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్.. సీఎం చేతుల మీదుగా హరేకృష్ణఫౌండేషన్‌కు చెక్కును అందించారు. నిధులు అందించిన సంస్థల ప్రతినిధులను రేవంత్ రెడ్డి అభినందించారు.

**విద్యార్థుల ట్రాక్ రికార్డు నిర్వహించాలి**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ట్రాక్ రికార్డును నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. విద్యార్థుల శారీరక ఎదుగుదల, విద్యా పురోగతి వంటి అంశాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహారంలోని పదార్థాల క్యాలరీలను లెక్కించేందుకు యాప్‌లను వినియోగించాలని సూచించారు.

**బ్రేక్‌ఫాస్ట్‌తో సమయానికి పాఠశాలకు..**

బ్రేక్‌ఫాస్ట్ అందించడం వల్ల విద్యార్థులు సమయానికి పాఠశాలలకు చేరుకునే అవకాశం ఉంటుందని సీఎం అన్నారు. ఆహార నాణ్యత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లోని ఆహారపు అలవాట్లను పరిగణనలోకి తీసుకుని ప్రాంతాల వారీగా బ్రేక్‌ఫాస్ట్‌ను తయారు చేయాలని పేర్కొన్నారు.

**కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం**

సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కిచెన్లలో తయారయ్యే ఆహారం, నాణ్యత, పంపిణీ తదితర అంశాలను పర్యవేక్షించేలా వ్యవస్థను రూపొందించాలని సూచించారు. సెంట్రల్ కిచెన్లను విద్యార్థులు సందర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం**

నవంబర్ 30లోగా సెంట్రల్ కిచెన్ల నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా సెంట్రల్ కిచెన్లను ఒకేసారి ప్రారంభించాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన ఈ కార్యక్రమం జీవితకాలం కొనసాగించే కార్యక్రమంగా ఉండేలా పటిష్ఠ వ్యవస్థను రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, హరే కృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్ర దాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన పలువురు సీరియల్ ఆర్టిస్టులు

మొదటిపేజీ తరువాయి

ఆరోపణలు చేసుకుంటున్నారని అన్నారు. అయితే ప్రజలు ఏం సంపాదించుకున్నారో ఈ రెండు పార్టీలు ఎప్పుడైనా చెప్పాయా? అని ప్రశ్నించారు.

**అవినీతి చిట్టా ఏమైంది?**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో బీఆర్ఎస్ అవినీతి చిట్టాను బయటపెడతామని హామీ ఇచ్చిందని రాంచందర్ రావు గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు దాటినా ఒక్కరినైనా జైలుకు పంపలేదని విమర్శించారు. అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయని ఆరోపించారు. రైతులను మోసం చేస్తున్నారు
ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనకు ప్రీమియం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని రాంచందర్ రావు ఆరోపించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**టీచర్ల అరెస్టుపైనా విమర్శలు**

తమ సమస్యలను పరిష్కరించాలని గాంధీ భవన్ వద్ద ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులను అరెస్టు చేశారని రాంచందర్ రావు అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులు, ఉపాధ్యాయులు, రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు.

**బీజేపీ ప్రత్యామ్నాయంగా ఎదుగుతోంది**

కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరుతో ప్రజలు విసిగిపోయారని రాంచందర్ రావు అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ పార్టీగా అవతరిస్తోందని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకుంటున్న ప్రజలు

- **కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి**
- **గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడికి నివాళులు**
- **జమ్మికుంట గాంధీచౌక్‌లో విగ్రహానికి పూలమాల**
- **వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారన్న బండి**
- **గాంధీ అసలైన వారసుడు మోదీ, బీజేపీ అని వ్యాఖ్య**
- **కాంగ్రెస్‌పై బండి సంజయ్ తీవ్ర విమర్శలు**
- **తెలంగాణలో రామరాజ్యం తీసుకొస్తామని ప్రకటన**
- **రేవంత్ రెడ్డిపై మతపరమైన వ్యాఖ్యల ఆరోపణ**
- **ఖైరతాబాద్ ఉపఎన్నికపై బండి సంజయ్ వ్యాఖ్యలు**
- **డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడి**
- **కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు బీజేపీ ప్రత్యామ్నాయమని వ్యాఖ్య**

హైదరాబాద్, (ప్రజాస్వరం):

గాంధీ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. దేశ ప్రజలు 'కాంగ్రెస్ ముక్త్ భారత్' కోరుకుంటున్నారని అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట గాంధీచౌక్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**వారసత్వ రాజకీయాలపై విమర్శలు**

వారసత్వ రాజకీయాలను మహాత్మా గాంధీ వ్యతిరేకించారని బండి సంజయ్ అన్నారు. గాంధీ అసలైన వారసుడు ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ అని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్‌ను 'ఇటలీ నేషనల్ కాంగ్రెస్'కు డూప్లికేట్‌గా అభివర్ణిస్తూ.. గాంధీ కుటుంబంపై విమర్శలు చేశారు.

**తెలంగాణలో రామరాజ్యం తెస్తాం**

రాబోయే రోజుల్లో గాంధీ వారసులుగా తెలంగాణలో రామరాజ్యం తీసుకొస్తామని బండి సంజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలను ఆయన బీజేపీ రాజకీయ దృక్పథంగా పేర్కొన్నారు.

**రేవంత్‌పై ఆరోపణలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ల పేరుతో హిందువులను విభజించే ప్రయత్నం చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. ఖైరతాబాద్ ఉపఎన్నికపై కూడా ఆయన మాట్లాడారు. ఖైరతాబాద్‌లో ముస్లిం ఓటర్ల సంఖ్యను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నాయకులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అయితే నియోజకవర్గంలో హిందూ ఓటర్లు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారని పేర్కొన్నారు.

**డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతోనే అభివృద్ధి**

కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని బండి సంజయ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే తెలంగాణలో అభివృద్ధి మరింత సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

# రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం

- **కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్**
- **మదనపల్లెలో ఉద్యానహబ్, ఐఎస్ఏకు శంకుస్థాపన**
- **కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్**
- **రైతులకు కిసాన్ క్రెడిట్ ద్వారా పంట రుణాలు**
- **యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడి**
- **యూరియా బ్యాగ్ రూ.300 కంటే ఎక్కువకు విక్రయించొద్దని ఆదేశాలు**
- **గ్రామాల్లో గోబర్ధన్ స్కీమ్‌తో బయోగ్యాస్ ఉత్పత్తి**
- **పంట నష్టాల నుంచి రైతులను కాపాడేందుకు కిసాన్ ఇన్సూరెన్స్**
- **సూర్యఘర్, పీఎం కుసుమ్ యోజనలతో సోలార్ పంపులు**
- **సోలార్ పంపుల ద్వారా ఉచిత విద్యుత్ అందించే ఏర్పాట్లు**
- **రాయలసీమ వ్యవసాయాభివృద్ధికి కేంద్రం సహకారం**

హైదరాబాద్, (ప్రజాస్వరం):



రాయలసీమను 'రతనాల సీమ'గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలో హార్టికల్చర్ హబ్, ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఐఎస్ఏ) శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

**కిసాన్ క్రెడిట్‌తో పంట రుణాలు**

కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రైతులకు పంటకు అవసరమైన డబ్బులు అందుతున్నాయని నిర్మలా సీతారామన్ తెలిపారు. రైతులు సాగు సమయంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఈ విధానం ఉపయోగపడుతుందని చెప్పారు.

**యూరియా కొరత లేకుండా చర్యలు**

దేశంలో యూరియా కొరత లేకుండా కేంద్రం పలు చర్యలు చేపడుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. యూరియా ఒక్కో బ్యాగ్‌ను రూ.300 కంటే ఎక్కువకు విక్రయించకూడదని గట్టి ఆదేశాలు ఇచ్చామని చెప్పారు.

**బయోగ్యాస్ ఉత్పత్తికి గోబర్ధన్**

గ్రామాల్లో గోబర్ధన్ స్కీమ్ ద్వారా బయోగ్యాస్ ఉత్పత్తికి అవసరమైన వ్యవస్థను ఏర్పాటు చేశామని నిర్మలా సీతారామన్ తెలిపారు. పశువుల వ్యర్థాలు, సేంద్రియ వ్యర్థాలను ఉపయోగించుకునేలా ఈ విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

**పంట నష్టాల నుంచి రక్షణ**

రైతులకు పంట నష్టం వచ్చినప్పుడు ఆర్థిక భరోసా కల్పించేందుకు కిసాన్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను తీసుకొచ్చామని కేంద్రమంత్రి తెలిపారు. పంట నష్టాల వల్ల రైతులపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించడమే దీని ఉద్దేశమని చెప్పారు.

**సోలార్ పంపులకు ప్రోత్సాహం**

సూర్యఘర్ యోజన, పీఎం కుసుమ్ యోజన ద్వారా సోలార్ పంపులను ఏర్పాటు చేస్తున్నామని నిర్మలా సీతారామన్ తెలిపారు. సోలార్ పంపుల ద్వారా రైతులకు ఉచిత విద్యుత్ అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రైతులకు తక్కువ ఖర్చుతో సాగునీరు, విద్యుత్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. రాయలసీమలో ఉద్యాన, వ్యవసాయ రంగాల అభివృద్ధికి కేంద్ర పథకాలను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.

# హైదరాబాద్‌లో మెట్రో–ఆర్టీసీ కామన్ పాస్..

మొదటిపేజీ తరువాయి




బేగంపేట నుంచి ఈ కామన్ పాస్‌లతో భట్టి విక్రమార్క, మంత్రులు మెట్రోలో ప్రయాణించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.

**ఒకే పాస్‌తో మెట్రో, ఆర్టీసీ**

మెట్రో రైలు, టీజీఎస్ఆర్టీసీ సేవలను ఒకే పాస్‌తో వినియోగించుకునేలా ఈ విధానాన్ని తీసుకొచ్చారు. రోజువారీ కామన్ పాస్ ధర రూ.400గా నిర్ణయించారు. ఇందులో మెట్రో వాటా రూ.300, ఆర్టీసీ వాటా రూ.100గా ఉంటుంది. నెలవారీ కామన్ పాస్ ధర రూ.8,500 కాగా.. ఇందులో మెట్రో వాటా రూ.7,000, ఆర్టీసీ వాటా రూ.1,500గా ఉంటుంది. మొదటిసారి కార్డు తీసుకునే సమయంలో రూ.100 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలి. కార్డు తిరిగి ఇచ్చినప్పుడు ఈ మొత్తం వాపసు లభిస్తుంది.

**ట్రాఫిక్, కాలుష్యం తగ్గించడమే లక్ష్యం**

ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తూ మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించామని చెప్పారు. ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతం అయితే నగరంలో ట్రాఫిక్ సమస్యలు, కాలుష్యం తగ్గుతాయని పేర్కొన్నారు. ఆర్టీసీ, మెట్రోతో పాటు ఆటో సేవలను కూడా సమన్వయం చేసి ప్రయాణికులకు సులభమైన రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని పొన్నం తెలిపారు. ఫస్ట్ మైల్, లాస్ట్ మైల్ కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఆటో రంగాన్ని కూడా ప్రజా రవాణా వ్యవస్థలో భాగస్వామ్యం చేస్తున్నట్లు వెల్లడించారు.

**ఆటో డ్రైవర్లకు న్యాయం చేస్తాం**

ఆటో డ్రైవర్లు ప్రజా రవాణా వ్యవస్థలో కీలక భాగస్వాములని పొన్నం ప్రభాకర్ అన్నారు. దాదాపు 12 ఏళ్లుగా పెరగని ఆటో ఛార్జీలపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలన చేస్తోందని తెలిపారు. ప్రజలపై అదనపు భారం పడకుండా, ఆటో డ్రైవర్లకు న్యాయం జరిగేలా ఛార్జీలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తామని పొన్నం తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమంతో పాటు ఆటో కార్మికుల సంక్షేమానికీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు.

**రూ.52 వేల కోట్లతో అభివృద్ధి పనులు**

హైదరాబాద్‌లో ప్రస్తుతం రూ.52 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మెట్రో ఫేజ్ 2లో రూ.38 వేల కోట్లతో పనులు చేపడుతున్నామని చెప్పారు. 366 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్, 21 రేడియల్ రోడ్ల అభివృద్ధి వంటి ప్రాజెక్టులను చేపడుతున్నట్లు తెలిపారు. మూసీ పునర్నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

**30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ**

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్‌ను మోస్ట్ లివబుల్ సిటీగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నగరంలో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులను నడిపే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆటోలకు రెట్రోఫిట్మెంట్‌ను తీసుకొచ్చామని, హిల్ట్ పాలసీని కూడా తీసుకొస్తున్నామని తెలిపారు.

**విజన్-2047లో ప్రజా రవాణాకు ప్రాధాన్యం**

విజన్2047లో ప్రజా రవాణాకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. భవిష్యత్ తరాలకు అనుగుణంగా సమగ్ర ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేస్తామని చెప్పారు. హైదరాబాద్‌లో ఆర్టీసీ, మెట్రో, ఆటో తదితర రవాణా వ్యవస్థలను టెక్నాలజీతో అనుసంధానం చేస్తామని వెల్లడించారు. ప్రయాణికులకు సులభమైన, సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని రవాణా సేవలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పైకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# హనుమాన్ చాలిసా చదివి ధైర్యం తెచ్చుకున్నా

మొదటిపేజీ తరువాయి

కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయలేదని అన్నారు. మచ్చర్ త్వరగా కోలుకోవాలని యావత్ భారతదేశం కోరుకుంటోందని తెలిపారు.

**'నేను లేవకపోతే అందరూ చనిపోయేవారు'**

మోదీతో మాట్లాడిన సమయంలో మచ్చర్ భావోద్వేగానికి గురయ్యారు. కాక్‌పిట్‌లో దాడి జరిగినప్పుడు తాను తీవ్రంగా గాయపడ్డానని చెప్పారు. విమానం కిందకు పడిపోతున్నట్లు గుర్తించానన్నారు.
ఆ సమయంలో తాను ఎలాగైనా పైకి లేవాల్సిందేనని నిర్ణయించుకున్నట్లు వివరించారు. తాను లేవకపోతే విమానంలోని ప్రయాణికులంతా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అర్థమైందన్నారు. గాయాలతోనే కాక్‌పిట్ తలుపు తెరిచానని చెప్పారు. దీంతో ప్రయాణికులు, సిబ్బంది లోపలికి వచ్చి దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

**'హనుమాన్ చాలీసా జపించాను'**

తీవ్రమైన పరిస్థితుల్లో తాను హనుమాన్ చాలీసా జపించానని మచ్చర్ తెలిపారు. ఇలాంటి అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు దాన్ని పఠిస్తానని చెప్పారు. దాడి సమయంలోనూ అదే చేశానన్నారు. తనకు గాయాలైన విషయాన్ని ఆ సమయంలో పట్టించుకోలేదని.. ఎవరి ప్రాణాలు పోకూడదనే ఆలోచనతోనే ఉన్నానని వివరించారు.

**'మీ నుంచి కాల్ రావడం గర్వంగా ఉంది'**

మోదీ తనకు ఎంతో ఆరాధ్యమైన వ్యక్తి అని మచ్చర్ అన్నారు. ఆయన నుంచి ఫోన్ రావడం ప్రత్యేకమైన క్షణమని చెప్పారు. ఇది తాను ఊహించని విషయమన్నారు.

**174 మందితో ప్రయాణం**

ఫ్లైదుబాయ్ ఎఫ్‌జెడ్1073 విమానం దుబాయ్ నుంచి టెల్‌అవీవ్‌కు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. విమానంలో 174 మంది ఉన్నారు. కాక్‌పిట్‌లో సహ పైలట్ మచ్చర్‌పై దాడి చేసినట్లు అధికారులు, అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఆ సమయంలో విమానం వేగంగా కిందకు దిగింది. గాయపడినప్పటికీ మచ్చర్ కాక్‌పిట్ తలుపు తెరవడంతో ప్రయాణికులు, సిబ్బంది జోక్యం చేసుకున్నారు. అనంతరం మరో పైలట్ బృందం విమానాన్ని అదుపులోకి తీసుకుంది. విమానం సౌదీ అరేబియాలోని తబుక్‌లో సురక్షితంగా ల్యాండ్ అయింది.

**ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు**

ఈ ఘటన తర్వాత మచ్చర్ ధైర్యంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కూడా ఆయన చర్యలను ప్రశంసించారు. మచ్చర్ చర్యలతో పెద్ద ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు.






## ఆర్టీసీ బస్సు ఢీ కొని వ్యవసాయ శాఖ ఉద్యోగి మృతి

**మెదక్ అక్టోబర్ 02 (ప్రజా స్వరం)**

మెదక్ జిల్లా కేంద్రంలోని ఎఫ్‌సీఐ గోదాముల సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ సద్దాం హుస్సేన్ మృతి చెందారు. రామాయంపేట నుంచి మెదక్‌కు వస్తున్న ఆర్టీసీ బస్సు (టీఎస్ 36 టి 0251) బుల్లెట్ పై వెళ్తున్న సద్దాం హుస్సేన్ వాహనాన్ని ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సద్దాం హుస్సేన్ మృతి చెందారు. సమాచారం అందుకున్న మెదక్ పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. సద్దాం హుస్సేన్ మృతి తో మెదక్ పట్టణంలో విషాదం నెలకొంది.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**మేడ్చల్,ప్రజాస్వరం**

ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో కౌన్సిలర్ బుక్య శారద రాజు నాయక్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ గూడూరు విజయలక్ష్మి, 7వ వార్డు కౌన్సిలర్ బందెల కుమార్, మున్సిపల్ సెక్రటరీ అపర్ణతో పాటు సీనియర్ నాయకులు హరిబాబు రెడ్డి, కుమ్మరి జహంగీర్, నాగరాజుచారి, చుక్క సత్యనారాయణ, మామిళ్ల మహేందర్ యాదవ్, బందెల స్వామి, మున్వర్ అలీ, హర్షత్ అలీ, చుక్క శంకర్, జీడిపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## మాంసం దుకాణాలపై సిఎంసి అధికారుల దాడులు

**ప్రజాస్వరం,మేడ్చల్**

మేడ్చల్ లో గాంధీ జయంతి సందర్భంగా మటన్ మార్కెట్‌లో సిఎంసి వెటర్నరీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొంపల్లి సర్కిల్ వెటర్నరీ వైద్యుడు నాగార్జున్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దాడుల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న రెండున్నర కిలోల మేక మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.




## తూప్రాన్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**తూప్రాన్, అక్టోబర్ 02.(ప్రజా స్వరం )**

గాంధీ జయంతి సందర్భంగా మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మైపాల్ రెడ్డి పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస మార్గం నేటి సమాజానికి ఎంతో అవసరమని, గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,భాస్కర్ రెడ్డి నర్సింగరావు గడప దేవేందర్ వెంకటేష్ గుప్త గడ్డం వెంకటేష్ యాదవ్ విశ్వరాజ్ శేషుభూషణ్ రెడ్డి అనిల్ గౌతమ్ గౌడ్ అబోధ్ వెంకటేష్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# కొడంగల్‌లో బీఆర్ఎస్ భారీ సభ

**మొదటిపేజీ తరువాయి**

సమాధానం ఇస్తామని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడైనా పర్యటించవచ్చని, అయితే సిరిసిల్లలో బలప్రదర్శన చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

**సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా?**

సిరిసిల్ల ఏమైనా పక్క రాష్ట్రంలో ఉందా అని తలసాని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేటలో కూడా సభ నిర్వహిస్తానని చెబుతున్నారని తెలిపారు. సిద్దిపేటలో సభ పూర్తయిన తర్వాత కొడంగల్‌లో బీఆర్ఎస్ సభ నిర్వహిస్తామని ప్రకటించారు. సిరిసిల్ల సభతో రేవంత్ రెడ్డికి వచ్చిన రాజకీయ మైలేజ్ కంటే నష్టమే ఎక్కువగా జరిగిందని తలసాని వ్యాఖ్యానించారు.

**కొడంగల్ సభతో చెమటలు పడతాయి**

బీఆర్ఎస్ కొడంగల్‌లో నిర్వహించే సభతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెమటలు పడతాయని తలసాని అన్నారు. ఈ సభ ద్వారా బీఆర్ఎస్ తన బలాన్ని చాటుతుందని చెప్పారు.

**ఖైరతాబాద్‌లో బీఆర్ఎస్‌దే గెలుపు**

ఖైరతాబాద్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ వంద శాతం విజయం సాధిస్తుందని తలసాని శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీలు మారిన కారణంగా దానం నాగేందర్‌పై ఖైరతాబాద్ ఓటర్లు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. గతంలో ఓటు హక్కును వినియోగించుకోని వారు సైతం ఈ ఉపఎన్నికలో కసితో ఓటు వేస్తారని పేర్కొన్నారు.

**జూబ్లీహిల్స్, కంటోన్మెంట్ పరిస్థితి వేరు**

జూబ్లీహిల్స్, కంటోన్మెంట్ ఉపఎన్నికల పరిస్థితి ఖైరతాబాద్‌కు భిన్నంగా ఉంటుందని తలసాని అన్నారు. డబ్బులు ఇచ్చినా ఈసారి ఓటర్లు కాంగ్రెస్‌కు ఓటు వేయరని వ్యాఖ్యానించారు.

**సస్పెన్షన్‌పై స్పీకర్‌ను ప్రశ్నించిన తలసాని**

అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడంపైనా తలసాని స్పందించారు. తాము అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసేంత తప్పు ఏం చేశామని ప్రశ్నించారు. బయట జరిగిన గొడవకు స్పీకర్‌కు ఏం సంబంధమని నిలదీశారు. అసెంబ్లీలో జరిగిన పరిణామాలపై స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని తలసాని తప్పుబట్టారు.



# మహాత్మా గాంధీ కి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

**జవహర్ నగర్, అక్టోబర్ 2,(ప్రజాస్వరం):**

జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి సందర్భంగా జవహర్ నగర్ లోని నాచారం ఫైర్ విక్టం కాలనీలోని మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులర్పించారు. మహాత్మా గాంధీ ఆశయాల కనుగుణంగా యువత ముందుకు సాగాలని వారన్నారు. కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ మేయర్ జవహర్ నగర్ 3వ డివిజన్ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు,మనోధర్ రెడ్డి చింతల శ్రీనివాస్ మాట్లా శ్రీనివాస్, సత్యం వంశరాజ్ ఎరగుండ్ల వెంకటేశ్వర్లు, గజ్వేల్ శంకర్ ,వీర్ల బుజంగం నాయకం భాస్కర్ నంగునూరి అశోక్, పొలాస కిరణ్, సోమేశ్ చారీ ,రాజు యాదవ్ కోయడ రాజు యాదవ్ కాలేషా, చాకలి జనార్దన్ శ్రీనివాస్ ,నర్సిములు అండాలు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీజీ ఆశయాలను ఆచరించాలి






- **సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటికీ మార్గదర్శకం...**
- **దేశ స్వాతంత్ర్య సాధనలో గాంధీజీ త్యాగాలు చిరస్మరణీయం...**
- **జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు..**

**మెదక్ అక్టోబర్ 02 (ప్రజా స్వరం)**

మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అన్నారు. గాంధీ జయంతి పురస్కరించుకుని శుక్రవారం మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎస్పీ శ్రీనివాస రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మా గాంధీజీ చేసిన పోరాటం, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. సత్యం, అహింస ను ఆయుధాలుగా చేసుకుని దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించేందుకు గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ప్రజా సేవలో నిస్వార్థంగా పని చేయడం, కర్తవ్య నిర్వహణలో నిజాయితీ, అంకితభావంతో వ్యవహరించడం ద్వారా గాంధీజీకి నిజమైన నివాళి అర్పించగలమని ఎస్పీ పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐలు జార్జ్, రాజశేఖర్ రెడ్డి, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం సమరశంఖం...

- **టీయూడబ్ల్యూజే–హెచ్143 ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డు ఉద్యమం...**
- **ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి:**
- **జిల్లా కన్వీనర్ సురేందర్‌రెడ్డి**

**మెదక్ అక్టోబర్ 02 (ప్రజా స్వరం)**

జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా క్యాష్ లెస్ వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే-హెచ్143 ఆధ్వర్యంలో మెదక్ లో శుక్రవారం పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని రాందాస్ చౌరస్తాలోని మహాత్మాగాంధీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తమ డిమాండ్లను పోస్ట్‌కార్డు లపై రాసి సీఎం రేవంత్ రెడ్డి కి పంపించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ పబ్బతి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఈహెచ్ఎస్ తరహాలో జర్నలిస్టుల కోసం ఈజేహెచ్ఎస్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు కార్పొరేట్ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.టీయూడబ్ల్యూజే-హెచ్143 రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 2 నుంచి 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న దశలవారీ ఉద్యమంలో భాగంగానే మెదక్‌లో పోస్ట్‌కార్డు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు సంబంధించి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్, సీనియర్ జర్నలిస్టులు బీవీకే రాజు, శ్రీనివాస్, గిరి, యాదగిరి, రాఘవులు, ఆంజనేయులు, కార్తీక్, వంశీ, ఉషయ్య, రాద్వ లక్ష్మణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.




# పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలి

- **గాంధీ విగ్రహం ముందు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో 'డిమాండ్స్ డే'**
- **కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం**

**మెదక్ అక్టోబర్ 02 (ప్రజా స్వరం)**

దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలని ఐజేయూ పిలుపు మేరకు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రం మెదక్ రాందాస్ చౌరస్తాలో డిమాండ్స్ డే నిరసన చేపట్టి, కలెక్టర్ ఎటి యూనుస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు ఎ. శంకర్ దయాళ్ చారి మాట్లాడుతూ... జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినం'గా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు.
సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, ఆధునిక యుగానికి అనువైన విధాన సిఫార్సులను రూపొందించడానికి ఒక కొత్త మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయడం అత్యవసరమన్నారు. పాత్రికేయులు, మీడియా సంస్థల భద్రత కోసం ఒక ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలన్నారు.
పత్రికా రంగం భారత ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పనిచేస్తుంది. స్వతంత్ర, సురక్షితమైన మీడియా వాతావరణం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి పునాది. శారీరక దాడులు, ఏకపక్ష నిర్బంధాలు, ఆన్‌లైన్ వేధింపులు, సంస్థాగత బెదిరింపులను ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. మీడియా సిబ్బంది తమ విధులను నిర్భయంగా నిర్వర్తించేలా చూడటానికి, కేంద్ర ప్రభుత్వం పాత్రికేయులను, మీడియా సిబ్బందిని, వార్తా సంస్థలను హింస, అనుచిత అణచివేత నుండి కాపాడే ఒక పటిష్టమైన, స్వతంత్ర జాతీయ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 1955, 1958 చట్టాల కింద మొదటగా హామీ ఇవ్వబడిన ప్రత్యేక రక్షణలను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు.
మీడియా ఉద్యోగుల కోసం రెండు దశాబ్దాల క్రితం, 2007లో ఏర్పాటు చేయబడింది. జీవన వ్యయాలు, ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగినప్పటికీ, ప్రభుత్వ, కార్పొరేట్ రంగాలలో జీతాలు ఎప్పటికప్పుడు సవరించబడుతున్నప్పటికీ, మీడియా కార్మికులకు చట్టబద్ధమైన వేతన నవీకరణలు అందలేదు. ముద్రణ, ప్రసార మరియు డిజిటల్ మీడియా సిబ్బందిని కలుపుకొని, న్యాయమైన, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా సర్దుబాటు చేయబడిన పరిహార నిర్మాణాలను సిఫార్సు చేయడానికి ఒక కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు.
రాష్ట్రంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు ఇళ్ళు, ఇళ్లస్థలాల సమస్య పరిష్కరించడంతో పాటు ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ అందించాలని, జర్నలిస్టులపై నిత్యం జరుగుతున్న దాడులను అరికట్టేందుకు తగిన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీ.జి. శ్రీనివాస్ శర్మ, ఐజేయూ సభ్యులు శ్రీనివాస్ మిన్పూర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బొందుగుల నాగరాజు, ప్రెస్ క్లబ్ కోశాధికారి అశోక్, గౌరవ సలహాదారులు ఫారూక్ హుస్సేన్, శ్రీధర్, హరినాథ్, గౌరవ అధ్యక్షులు కామాటి కృష్ణ, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ బాధ్యులు రమేష్ గౌడ్, నగేష్, శివ చరణ్, రాము పటేరి, ప్రకాష్, రామ కృష్ణ గౌడ్, కృష్ణ



గౌడ్, రాజశేఖర్, బోనగిరి చంద్రశేఖర్, గోవర్ధన్ రెడ్డి, చింతల రమేష్, ఖయ్యుం, యూసుఫ్ అలీ, సఫ్దర్, హమీద్, రాము పటేరి, నరేందర్, నర్సింహులు, సత్యనారాయణ, బైరవరెడ్డి, రాంచందర్ రెడ్డి, గిరి, శ్రీహరి గౌడ్, కార్తీక్, సాయి, ఆంజనేయులు గౌడ్, సుభాష్, రాఘవులు, జనార్దన్, రఘు, స్వాగత్ రాజు, శ్రీను, రాజ శేఖర్, అల్లాడి శేఖర్, లక్ష్మి నారాయణ, మురళీధర్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## అరుంధతి నగర్ మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన నేతలు

**జవహర్‌నగర్, అక్టోబర్ 2,(ప్రజాస్వరం):**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జవహర్ నగర్ అరుంధతి నగర్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి మాజీ మేయర్ మేకల కావ్య, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్,మాజీ కార్పొరేటర్లు సంగీత రాజశేఖర్,పల్లపు రవి స్థానిక నాయకులతో కలిసి నివాళులర్పించారు.ఈ ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చూపిన శాంతి,అహింసా మార్గాలను కొనియాడారు.



గాంధీజీ సిద్ధాంతాలు ప్రపంచానికి స్ఫూర్తి దాయకంగా నిలిచాయి అన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు కె.విక్రమ్,వంశీ, ఎం.రాజేందర్,ఎం.డి. మోహిన్,అశోక్,ఎం.డి. అజాద్,ఎం. మనోజ్,ఎం. రాజు,చందు, పి.హరీష్, బలరాం ,శ్రీనివాస్,నాగరాజు, నవీన్,ఎం.దయ,సాగర్, బిజెపి నాయకుడు శివ కేశవ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి: సర్పంచ్ సంతోష గౌండ స్వామి యాదవ్

**నార్సింగి, ( ప్రజా స్వరం ) అక్టోబర్ 2**

నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ చిత్ర పటానికి గ్రామ సర్పంచ్ సంతోష గౌండ స్వామి యాదవ్, ఉప సర్పంచ్ విజయ్ కుమార్, వార్డు సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష గౌండ స్వామి యాదవ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకుని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, ఐక్యత, గ్రామ స్వరాజ్యం వంటి ఆశయాలు నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను జీవితంలో ఆచరించడంతో పాటు గ్రామాల్లో పరిశుభ్రతను పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములై



ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, శాంతియుతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను స్మరించుకున్నారు. అనంతరం గ్రామ చావిడి వద్ద విబిజీ రామ్ జి పైన గ్రామసభ నిర్వహించారు, సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ అందరూ కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు, అనంతరం ఇటీవల రైల్వే ఉద్యోగం సాధించిన వడ్ల అరుణ్ కుమార్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు అరుణ్ యాదవ్, నవీన్ కుమార్, జంగర్ల మురళి, మానస కుమార్, మానస నవీన్, నవనీత వెంకటేశం, లక్ష్మి, శ్రీనివాస్, మల్లేశం గ్రామస్తులు మల్లేశం, చంద్రం గౌడ్, శ్రీరామ్ భరత్, భాను ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ రవితో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొని గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.

## సుక్కమ్మ బస్తి లో సిసి రోడ్ పనులు ప్రారంభం

**జవహర్ నగర్, అక్టోబర్ 2, (ప్రజాస్వరం)**

జవహర్ డివిజన్ పరిధిలోని సుక్కమ్మ బస్తీ లో 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను శుక్రవారం జవహర్ నగర్ మాజీ మేయర్ జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్ని కాలనీలలో ప్రత్యేక ప్రణాళిక ప్రకారం అన్ని కాలనీలలో త్వరితగతిన అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు



బల్లి శ్రీనివాస్, నాయకులు సంగారెడ్డి మనోధర్ రెడ్డి, చింతల శ్రీనివాస్ ,వీర్ల బుజంగం,గజ్వేల్ శంకర్ కాలేషా ,రాజు యాదవ్, సత్యం వంశరాజ్ కాలనీ వాసులు పాలుగొన్నారు.

## మల్కాపూర్ లో ప్రత్యేక గ్రామ సభ...

**తూప్రాన్ అక్టోబర్ 02 (ప్రజా స్వరం)**



తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో బి బి జి రాంజీ పథకంపై సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ ఆవరణలో సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాపులను వేసి పనులపై ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు. ఎల్నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి సంరక్షణకు సంబంధించిన పనులపై గ్రామ సభలో చర్చించి పనులను ఆమోదించారు. ఇంకుడు గుంతలు, పంట కుంట, బోర్ల రీఛార్జ్, కందకాలు, కుంటల పూడికతీత పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో శాలిక, సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, ఏపీఓ సంతోష్ రెడ్డిలు గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మహేశ్వరి, ఉప సర్పంచ్ స్వామి, పాలకవర్గ సభ్యులు పిట్ల వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు, అంగన్వాడి టీచర్లు లావణ్య, స్వర్ణలత, వివో ఏ సంతోష, ఆశవర్కర్ ఇందిరా, మహిళలు పాల్గొన్నారు.






## రూఫ్‌టాప్ సోలార్‌పై అవగాహన కార్యక్రమం

**ప్రజాస్వరం,మేడ్చల్**

ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన(సేవా సేతు అభియాన్)లో భాగంగా ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ప్యానల్లను ఏర్పాటు చేసుకుని సౌర విద్యుత్‌ను వినియోగించుకోవడంతో పాటు, ప్రభుత్వం అందించే సబ్సిడీ ప్రయోజనాలను ప్రజలకు తెలియజేసేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.
అక్టోబర్ 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ మేడ్చల్ డీఈ జాన్ పోతురాజు గారు తెలిపారు. మేడ్చల్ డీఈ కార్యాలయం/వినియోగదారుల సేవా కేంద్రం ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు.ఈ కార్యక్రమంలో రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు, సౌర విద్యుత్ వినియోగం, ప్రభుత్వ సబ్సిడీ మరియు పథకానికి సంబంధించిన ఇతర వివరాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.

## గాంధీజీ చూపిన అహింసా శాంతి మార్గంలో నడవాలి

**జవహర్ నగర్ అక్టోబర్ 2 (ప్రజాస్వరం):**

శాంతి బాటలో పయనించి అభివృద్ధిలో ముందుకెలదామని జవహర్ నగర్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస గుప్తాలు అన్నారు. శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని జవహర్ నగర్ పాపయ్య నగర్ కాలనీలో, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తాలుమహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం మాట్లాడుతూ... గాంధీజీ చూపిన అహింస ,శాంతి మార్గంలో మనమంతా నడవాలి అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు శ్రీనివాస్ రెడ్డి, గొడుగు వేణు,పల్లపు రవి, కాలనీవాసులు శ్రీమాన్, నర్సింగ్,బాలు,భారతి,రాజు తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2007/18184, CELL : 8008609999